# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
10-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 5

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


ఒక ఒరలో రెండు కత్తులే ఇమడవు. ఇక మూడు కత్తులను ఇరికిస్తే ఎలా ఉంటుంది. చిరిగి చాటవుతుంది. ప్రస్తుతం ఏపీలో కూటమి పరిస్థితి దాదాపు అలాగే ఉంది. అధికారం చేపట్టడమే లక్ష్యంగా మూడు పార్టీలు కలిసి పోటీచేశాయి. అనుకున్నది సాధించాయి. మరి ఐదేళ్లు కలిసే ఉంటాయా? అన్నది మాత్రం అనుమానంగానే ఉంది. ఎందుకంటే కూటమిలో అతిపెద్దదైన పార్టీలో అసంతృప్తి మొదలైపోయింది. అది ఎంత దూరం వెళ్తుందో ఏమో మరి.

క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో



# ఏపీ కూటమిలో లుకలుకలు!

## మూడు పార్టీలు కలిసి పనిచేసేది ఎన్నాళ్లు?

## టీడీపీ నేతల్లో అసంతృప్తికి కారణాలేంటి?

## నామినేటెడ్ పదవుల విషయంలో రగడ

- కూటమిలో అన్యాయం జరిగిందెవరికి?
- పెద్ద పార్టీ కాబట్టే టీడీపీకి ఎక్కువ పదవులా?
- బీజేపీని కావాలనే దూరం పెడుతున్నారా?
- జనసేన, బీజేపీ గెలిచిన నియోజకవర్గాల్లో టీడీపీ పరిస్థితేంటి?
- టీడీపీ నేతల్లో నైరాశ్యం ఎందుకు?
- కూటమి కథ కంచికేనా?

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలో ఉన్నా. ఆ మూడు పార్టీల మధ్య రోజుకో పంచాయితీ జరుగుతూనే ఉంది. ముఖ్యంగా నామినేటెడ్ పదవుల విషయంలో ఎవరికి వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ ఏమో తమ పార్టీని కరివేపాకులా తీసేస్తున్నారని ఒకటి, రెండు పదవులు ఇచ్చి మమ అనిపిస్తున్నారని వాపోతోంది. మరి పెద్ద పార్టీ టీడీపీ అయినా సంతృప్తిగా ఉందా? అంటే అదీలేదు.

- మిగతా 2వ పేజీలో

## బీజేపీతో కలిసి రేవంత్‌రెడ్డి

# భారీ స్కామ్..!

## జేపీతో కలిసి రేవంత్‌రెడ్డి భారీ స్కామ్..!

## త్వరలో పేలనున్న పొలిటికల్ బాంబ్ ఇదేనా..!



400 ఎకరాలే కాదని... దీని వెనుక వేల కోట్ల స్కామ్ ఉందా..?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీజేపీ కాపాడుతోందా..?

అందులో బీజేపీ పాత్ర ఉందనడం.. సంచలనం..!

త్వరలోనే భారీ స్కామ్ బయటపెడతానంటూ.. కేటీఆర్.

బీజేపీతో కలిసి రేవంత్‌రెడ్డి స్కామ్ చేశారా...? కమలం పార్టీ రేవంత్‌రెడ్డికి సహకరిస్తోందా... ఇది నిజమేనా...! త్వరలోనే భారీ కుంభకోణం బయటపెడతానన్న కేటీఆర్ వ్యాఖ్యల వెనుక అర్థమేంటి..? కేటీఆర్ చేస్తున్నవి రాజకీయ విమర్శలా... వాస్తవాలా..? అదేమో గానీ... తెలంగాణ రాజకీయాల్లో మాత్రం హాట్‌హాట్ చర్చ మొదలైపోయింది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణ రాజకీయాల్లో త్వరలోనే పొలిటికల్ బాంబ్ పేలబోతోందని కేటీఆర్ చెప్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారాయన. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీజేపీ కాపాడుతోందని అన్నారు. అంతేకాదు.. త్వరలోనే ఒక భారీ కుంభకోణాన్ని బయటపెడతానని చెప్పారు కేటీఆర్. అది 400 ఎకరాలే కాదని...

- మిగతా 2వ పేజీలో



## ఇబ్రహీంపట్నం తుర్కయంజాల్ లో

# ఉద్రిక్త పరిస్థితులు

- శివాజీ నగర్ ఫేస్ -2 సర్వే నెం . 240,241,242 లో
- ప్లాట్ల భూ వివాదంలో ఇరువర్గాల ఘర్షణ
- పరస్పరం రాళ్ల దాడులు, పలువురికి గాయాలు
- 300మంది కుటుంబాల అర్ధనాదాలు
- కన్నీటి పర్యంతం.. వందల మంది కుటుంబాలు

మిగతా 2లో



# బ్రిటిషర్ల కంటే బీజేపీ డేంజర్: సీఎం రేవంత్

## వైఎస్ జగన్‌కు

# ప్రాణహాని?



- అభిమానుల ముసుగులో అసాంఘికశక్తుల ప్రవేశం?
- రాప్తాడు పర్యటనలో స్పష్టంగా కన్పించిన భద్రతా లోపం
- హెలికాప్టర్ విండ్ షీల్డ్ ఊడగొట్టింది దుండగులేనా?
- తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారా?
- వైసీపీ నేతల వాదనేంటి? పోలీసులేమంటున్నారు?

క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో : వైఎస్ జగన్‌కు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ. ఆయన ఎక్కడికి వెళ్లినా అభిమానులు పోటెత్తుతారు. తమ అభిమాన నేతను ఒక్కసారి కలవాలని, మనసారా పలకరించాలని, ఒక్కసారి చేయి కలపాలని వారు తాపత్రయపడుతుంటారు. అది మంచిదే కానీ, శృతిమించింతేనే ప్రమాదం. ఈ మధ్య జగన్‌కు పోలీసుల భద్రత తగ్గించారన్న ఆరోపణలూ వస్తున్నాయి. దీంతో అభిమానులను కంట్రోల్ చేసేవారు ఉండటం లేదు. మరోవైపు అభిమానుల ముసుగులో అసాంఘిక శక్తులు కుట్రలు చేస్తున్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అనుమానిస్తున్నారు. వారికి ఆ అనుమానం ఎందుకు వచ్చింది? అందులో ఎంత నిజముంది?

మిగతా 2లో

# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

- వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
- తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం
- ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా
- బంగారం రుణాలపై ఆంక్షలు విధించే యోచనలో ఆర్‌బిఐ

**ముంబై, (క్రైమ్ మిర్రర్):** విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు.



మిగతా 2లో

# ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి

- పన్నుల వసూళ్లు పెరిగేలా చూడండి
- ఎఐ సాయంతో ఎగవేతదాదరులను గుర్తించండి
- అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

## మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

- జల్‌పల్లి నివాసం ముందు మనోజ్ బైఠాయింపు
- ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసుల మొహరింపు
- ఆస్తి పంచాయితీ కాదంటున్న మంచు మనోజ్

మిగతా 2లో






# ఏపీ కూటమిలో లుకలుకలు!

(మొదటి పేజీ తరువాయి)

అదేంటి నామినేటెడ్ పదవుల్లో అగ్రభాగం టీడీపీదే కదా ఇక అసంతృప్తి ఎందుకు అనుకుంటున్నారా! అయితే వారి బాధేంటో ఒకసారి వినండి. కూటమిలో బలమైన పార్టీ టీడీపీ ఆ పార్టీకి కేడర్ కూడా ఎక్కువే. అయితే మూడు పార్టీలు కలిసి అధికారం పంచుకుంటున్నాయి కనుక నామినేటెడ్ పదవుల్లో మూడు పార్టీలకు భాగాలు పంచుతున్నారు. అగ్రభాగం టీడీపీ తీసుకున్నా పార్టీ కోసం పనిచేసిన అందరికీ న్యాయం చేయలేకపోకపోతోంది. పైగా కొన్ని చోట్ల బలమైన టీడీపీ నేతలను పక్కనపెట్టి పొత్తులో భాగంగా జనసేన, బీజేపీకి పదవులు ఇవ్వాల్సి వస్తోంది. ఇక్కడే అసలు సమస్య మొదలవుతోంది. పొత్తులో భాగంగా నియోజకవర్గాల్లో బలమే లేని జనసేన, బీజేపీ నేతలకు పదవులు వస్తున్నాయని కష్టపడి పనిచేసి, ప్రజల్లో ఉంటున్న తమకు మాత్రం విలువ లేకుండా పోతోందన్నది టీడీపీ నేతల వర్షన్. ఎరాయలసీమ జిల్లాలో పర్యటించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ముందు కూడా టీడీపీ క్యాడర్ ఇదే చెప్పుకొచ్చారట. వారి బాధ విన్న పల్లా నిజమే అని ఒప్పుకుంటున్నారు. నామినేటెడ్ పదవుల్లో అన్యాయం



జరుగుతోంది. దీన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని క్యాడర్‌తో చెప్పారట. అయితే మూడు పార్టీలు కలిసి అధికారం పంచుకుంటుంటే అందరికీ న్యాయం చేయడం కల్లో మాట. మరి టీడీపీ క్యాడర్‌లో పెరుగుతున్న అసంతృప్తి జ్వాలగా మారితే వచ్చే ఎన్నికల పరిస్థితి ఏంటి? మళ్లీ మూడు పార్టీలు కలిసి పనిచేసేందుకు టీడీపీ కేడర్ ఒప్పుకుంటుందా? లేదా కూటమి కల్లాసవుతుందా?

# వైఎస్ జగన్‌కు ప్రాణహాని?

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్ జగన్ రాప్తాడులో పర్యటించారు. రామగిరి ఎంపీపీ ఎన్నికల సందర్భంగా టీడీపీ, వైసీపీ మధ్య జరిగిన గొడవల్లో పాపిరెడ్డిపల్లిలో ఉంటున్న లింగయ్య హత్యకు గురయ్యాడు. వైసీపీకి చెందిన లింగయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వైఎస్ జగన్ వెళ్లారు. కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. టీడీపీ తీరును ఎండగట్టారు. అయితే జగన్ పర్యటనలో భద్రతా లోపం కనిపించింది. పర్యటన ముగించుకుని తిరిగి వెళ్లేందుకు జగన్ హెలిప్యాడ్ దగ్గరకు వచ్చారు. అప్పటికే అక్కడ గుమికూడిన జనం ఒక్కసారిగా పోటెత్తారు. జగన్ మీద పడినంత పనిచేశారు. వారి ధాటికిహెలికాప్టర్ విండ్ షీల్డ్ కూడా పగిలిపోయింది. దీంతో జగన్ రోడ్డుమార్గంలో వెళ్లాల్సి వచ్చింది.

మరోవైపు జగన్ రాప్తాడు పర్యటనలో భద్రతా లోపం లేదని అనంతపురం జిల్లా పోలీసులు చెబుతున్నారు. జనసమీకరణ చేయొద్దని వైసీపీ నేతలను కోరినా వారు పట్టించుకోలేదన్నారు. జగన్ పర్యటనకు 1100 మంది పోలీసులతో భద్రత కల్పించామన్నారు. అయితే వైసీపీ నేత తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రెచ్చగొట్టేలా మాట్లాడటం వల్లే ఇలా జరిగిందని అంటున్నారు. కొంతమంది హెలికాప్టర్ డోర్ పట్టుకుని లాగడంతో అది దెబ్బతిన్నదని వివరణ ఇచ్చారు.

హెలికాప్టర్‌లో విండ్ షీల్డ్ డ్యామేజీపై వైసీపీ పలు అనుమానాలు వ్యక్తం చేస్తోంది. అభిమానులైతే అలా చేయరని, ఫ్యాన్స్ ముసుగులో కొందరు దుండగులు, అసాంఘిక శక్తులే ఇలా చేస్తున్నారని ఫైరయ్యారు. పథకం ప్రకారమే ఇలా చేసుండొచ్చని అనుమానిస్తున్నారు. గతంలో వైఎస్ జగన్‌పై రెండు సార్లు జరిగిన దాడిని ఉదహరిస్తున్నారు.

రాప్తాడు పర్యటనే కాదు, ఇటీవల జగన్ ఎక్కడ పర్యటనలు చేసినా భద్రతా లోపం స్పష్టం కనిపిస్తోందని ఆరోపిస్తున్నారు వైసీపీ నేతలు. గుంటూరు మిర్చి యార్డ్ దగ్గర ప్రజలు ఒక్కసారి జగన్‌ను చుట్టుముట్టిన సంఘటనను కూడా గుర్తుచేస్తున్నారు. రాప్తాడు పర్యటనపై రెండు రోజుల ముందే సమాచారం ఇచ్చినా పోలీసులు భద్రతా చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడికి కల్పించే భద్రత ఇదేనా అని ప్రశ్నిస్తున్నారు? కావాలనే జగన్‌కు భద్రత కల్పించడంలేదని మండిపడుతున్నారు.

# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా. త్రైమాసికాల వారీగా 3.6శాతం, 3.9శాతం, 3.8శాతం, 4.4శాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటితో రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఇకపోతే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి.

## బ్రిటిషర్ల కంటే బీజేపీ డేంజర్: సీఎం రేవంత్

హైదరాబాద్: బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు చాలా ప్రమాదకరమైన వారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వాళ్లను తరిమి కొట్టినట్లే రాహుల్‌గాంధీ నాయకత్వంలో మనమంతా దేశంలో బీజేపీని ఓడించి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ ఆలోచన విధానాన్ని కాంగ్రెస్ పార్టీ రాహుల్‌గాంధీ నేతృత్వంలో ముందుకు తీసుకుని వెళ్తుంటే.. ప్రధానమంత్రి మోదీ మాత్రం దేశ వ్యాప్తంగా గాడ్సే విధానాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అహ్మదాబాద్‌లో జరుగుతున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సదస్సు 'న్యాయ్‌పథ్'లో బుధవారం సీఎం ప్రసంగించారు.'గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో మా తెలంగాణ ప్రజలకు సంబంధం ఉంది. దేశ ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు తెలంగాణకు రాలేదు. అప్పుడు మాకు స్వాతంత్ర్యం ప్రసాదించిన వల్లభాయ్ పటేల్‌తో మాకు హృదయపూర్వక బంధం ఉంది. వల్లభాయ్ పటేల్ మాకు స్వాతంత్ర్యం ఇస్తే.. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని అందించారు. వల్లభాయ్ పటేల్ భూమి నుంచి నేను ఒకటే చెబుతున్నా. మేము బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వం..అడ్డుకుంటాం. వారిని ఎవరూ క్షమించరు' అని రేవంత్ అన్నారు.



# ఇబ్రహీంపట్నం తుర్కయంజాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు

క్రైమ్ మిర్రర్, తుర్కయంజాల్: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శివాజీ నగర్ ఫేస్ -2 భూ వివాదంలో చెలరేగిన ఘర్షణ పరస్పర రాళ్లదాడులకు ఇద్దరి మధ్య దాడిలో రెండు ద్విచక్ర వాహనాలు తగలబెట్టడం జరిగింది. కొంత మంది కి గాయాలు కావటం జరిగింది. వివరాల్లోకి వెళ్తే... కమ్మగూడలోని సర్వే నెంబర్ 240, 241, 242లో 10.09 ఎకరాల భూమి విషయంలో ఓ మహిళకు అనుకూలంగా కోర్టు తీర్పు వచ్చింది. దీంతో ఆ భూమి తమదేనంటూ కొన్నాళ్లుగా అక్కడ కబ్జా తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో వెంచర్లు వెలిసి, కొందరు ఇళ్లు కూడా నిర్మించుకున్నారు. దీంతో ప్లాట్లు, ఇళ్ల యజమానులకు, ఆ మహిళ వర్గానికి సంబంధించి గొడవలు జరుగుతున్నాయి. 10రోజుల క్రితం ప్లాట్లలో వేసిన కడీలను, ఇతరత్రా నిర్మాణాలను కూల్చారు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున మరోసారి తమకు కోర్టు నుంచి ఉత్తర్వులు ఉన్నాయంటూ పలువురు ప్లాట్ల కడీలు, ఫ్రీ కాస్ట్ గోడలను కూల్చివేసేందుకు యత్నించారు. దీంతో స్థానిక ప్రజలు, ప్లాట్ల యజమానులు కబ్జాకు యత్నిస్తున్న వారిని అడ్డుకున్నారు. ఇరువర్గాలు తీవ్రంగా ప్రతిఘటించడంతో ఉద్రిక్తతకు దారితీసింది. పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. ఘర్షణలో పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తిరగబడటంతో కబ్జాకు యత్నిస్తున్న వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న వనస్థలిపురం పోలీసులు భారీగా మోహరించి, పరిస్థితులను అదుపులోకి తెచ్చారు.

# బీజేపీతో కలిసి రేవంత్‌రెడ్డి భారీ స్కామ్..!

(మొదటి పేజీ తరువాయి)

దీని వెనుక వేల కోట్ల స్కామ్ ఉందని... ఈ కుంభకోణంలో బీజేపీకి చెందిన ఒక ఎంపీ పాత్ర కూడా ఉందని ఆరోపించారు. కేటీఆర్ వ్యాఖ్యలు... తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. రేవంత్‌రెడ్డి స్కామ్ చేశారని ఆరోపించడం ఒక ఎత్తైతే.. అందులో బీజేపీ పాత్ర ఉందనడం.. సంచలనం రేపుతోంది. సీఎం రేవంత్‌రెడ్డిని వెనకుండి నడిపిస్తున్నది బీజేపీనే అని ఆరోపించారు కేటీఆర్. తెలంగాణలో ఆర్ఆర్ (రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ) ట్యాక్స్ గురించి చెప్పిన ప్రధాని మోడీ.. వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. బీజేపీ... రేవంత్‌రెడ్డిని బలపరుస్తోందని... దేశంలో అత్యంత శక్తివంతమైన సీఎం రేవంత్‌రెడ్డే అని అన్నారాయన. రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంలా ఉన్నారని ఆరోపించారు కేటీఆర్. కేంద్ర ప్రభుత్వం తలుచుకుంటే.. %ఎజఖ% భూముల విక్రయం ఆపగలదని.. కానీ అలా చేయడంలేదన్నారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణకు నష్టం తప్పదన్నారు కేటీఆర్. త్వరలోనే భారీ స్కామ్ బయటపెడతారంటూ హెచ్చరించారు. త్వరలోనే అంటే... వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభలోనా...? ఆ రోజే... బీజేపీ, కాంగ్రెస్‌పై కేటీఆర్ విరుచుకుపడబోతున్నారా..? ఏమో చూడాలి.



# మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్): నటుడు మోహన్‌బాబు కుటుంబం మరోమారు రోడ్డున పడింది. సొంత గొడవలతో పోలీస్ స్టేషన్ ఎక్కిన తనయులు తాజాగా మరో వివాదంతో ముందుకు వచ్చారు. ఇలా తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. తన కారు పోయిందని పేర్కొంటూ మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసి,ఇదంతా తన సోదరుడు విష్ణు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం జల్‌పల్లి నివాసం వద్దకు చేరుకున్న మనోజ్.. గేటు బయట భైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమది ఆస్తి గొడవ కాదన్నారు. తన జుట్టు విష్ణు చేతుల్లోకి ఇచ్చేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. నాకు ఈ ఆస్తి వద్దని నాన్నకు ఎప్పుడో చెప్పాను. ఇది ఆస్తి గొడవ కాదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఇదంతా. అక్కడే మొదలైంది ఈ గొడవ. డిసెంబర్ నుంచి గొడవలు జరుగుతున్నా పోలీసులు ఇప్పటివరకూ ఒక్క ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. కత్తులు, గన్‌లతో రౌడీలు మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. దానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పోలీసులకు ఇచ్చాను. ఇంట్లో నా పెంపుడు జంతువులు, ఇతర



వస్తువులు ఉన్నాయి. వాటికోసమే వచ్చా అని మనోజ్ చెప్పారు. పాప పుట్టినరోజు కోసం మేం జయపుర వెళ్లిన తర్వాత విష్ణు ప్లాన్ చేసి ఇదంతా చేశారు. విష్ణు అనుచరులు ఇంటికి వచ్చి కార్లను తీసుకెళ్లారు. నా సెక్యూరిటీ-పై దాడి చేశారు. కమిషనర్ ఇచ్చిన బైండోవర్‌ను వాళ్లు ఎన్నోసార్లు దాటారు. నేను తప్పు చేశానని, ఆస్తి అడిగానని ఒక్క సాక్ష్యాధారం బయటపెట్టమనండి. అప్పుడు వాళ్లందరి కాళ్లపై పడి క్షమాపణ కోరతా. చోరీ గురించి పోలీసులకు చెబుతున్నా యాక్షన్ తీసుకోవడం లేదు. నా సెక్యూరిటీ- ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదు. ఇప్పుడు నా ఇంట్లోకి వెళ్లడానికి ఆర్డర్ కావాలని పోలీసులు అడుగుతున్నారు. మోహన్‌బాబు చెబితేనే లోపలికి పంపిస్తానని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నా విన్నపం ఒక్కటే. కోర్టు నోటీసులతో వచ్చినా లోపలకు పంపించడం లేదు. నా సమస్యను పరిష్కరించండని మనోజ్ విజ్ఞప్తి చేశారు. నా కుటుంబం నుంచి ఇప్పటివరకూ ఒక్క రూపాయి తీసుకోలేదు. బయట ప్రొడెక్షన్‌లో హిట్ కొడితే తీసుకొచ్చి సొంత నిర్మాణ సంస్థలో సినిమా చేయాల్సిందేనని అనేవారు. విష్ణు కెరీర్ నిలబెట్టడం కోసం లేడీ గెటప్ కూడా వేశా. వాళ్ల కోసం ఎంతో గొడ్డు చాకిరీ చేశా. అయినా ఎందుకింతలా దిగజారుతున్నారో అర్థం కావడం లేదు.

# ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి

అమరావతి,(క్రైమ్ మిర్రర్): రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ పక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా పక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. -టె-క్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.

# కోమరబండ గ్రామంలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం

**జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.**

**భాహిరంగంగా మద్యం తాగుతూ సామాన్యులను, మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్పి గారు ఈ సందర్భంగా ఆకతాయిలను హెచ్చరించారు.**

కోదాడ ఏప్రిల్ 09 ( క్రైమ్ మిర్రర్): ప్రజలకు చట్టాలు, శిక్షలు వివరించడానికి పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా పోలీసులు మీ ముందుకు వచ్చారు అన్నారు. ప్రజలకు నేరప్రవృత్తి దరి చేరకుండా, నేరాలకు పాల్పడకుండా చేయాలనే ఉద్దేశ్యంతో మీ ముందుకు వచ్చాము. తప్పులు చేసి సమాజంలో తల దించుకోవద్దు, అందరూ మంచిగా ఉండి సమాజంలో మంచి పేరుకోసం మంచి ప్రవర్తనతో ఉంటారు, ఎవరో ఒక్కరూ చెడు నడవడిక కలిగి ఉంటారు వీరి ఆలోచన శైలి భిన్నంగా ఉంటుంది విచక్షణ లేకుండా నేరాలకు పాల్పడతారు, కేసుల్లో చిక్కుకుని జైలు పాలౌతారు అన్నారు. ఇలాంటి వారితో సమాజంలో శాంతి భద్రతలకు ఆటంకం వస్తుంది అన్నారు. ఇలాంటి చెడు ప్రవర్తన కలిగిన వారిని చట్టపరిధిలోకి తెచ్చి మంచి పౌరులుగా మార్చుకోవాల్సిన బాధ్యత మన పై ఉన్నది. క్రమశిక్షణ కలిగి ఉండాలి. గ్రామంలో ప్రశాంత వాతవరణం ఉంటే భవిష్యత్తులో యువత మంచి మార్గంలో నడుస్తారు అన్నారు. పిల్లలను బాగా చదివించి ఉన్నత ఉద్యోగులుగా, ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాలి అన్నారు. ఏ చర్యలకు, ఏ నేరానికి ఎలాంటి శిక్షలు అనేది చట్టం రూపొందించారు, ఇప్పుడు చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, నేరం చేస్తే జైలుకు వెళ్ళక తప్పదు అని ఎస్పి గారు హెచ్చరించారు. పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదైతే ఎప్పటికీ ఆ పేరు పోదు, భవిష్యత్తులో సమస్యలు వస్తాయి అన్నారు.స్వార్థంతో, అత్యాశతో చాలా మంది ఇతరులపై దాడులు చేస్తున్నారు, నేరాలకు పాల్పడుతున్నారు. గ్రామంలో చాలా మంది మద్యం మత్తులో గ్రామ మహిళలను ఇబ్బందులు గురి చేస్తున్నారు అనేది మా దృష్టి తెచ్చారు, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం, గ్రామం పై పోలీసు నిఘా ఉంచుతాం అన్నారు. గ్రామంలో %ఎ%ఎ% కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి అన్నారు. ప్రస్తుత సమాజంలో సాంకేతికత పాటు సైబర్ మోసాలు పెరిగినాయి, సైబర్ నేరగాళ్లు అత్యాశ చూపుతూ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తారు, కష్టం చేసుకున్న డబ్బులు దొంగిలిస్తారు అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అన్నారు. బహుమతులు వచ్చాయి, మంచి లోన్ అవకాశం ఉన్నది అంటే నమ్మవద్దు అన్నారు. పథకాల పేరిట వేలిముద్రలు కావాలంటూ సంప్రదిస్తారు ఇలాంటి వారిని నిర్ధారించుకోకుండా వివరాలు ఇవ్వవద్దు అన్నారు. మీ పిల్లలు, మీ వాళ్ళు కేసుల్లో చిక్కుకున్నారు అంటూ CIB, CID అంటూ ఫోన్ చేసి భయపెడతాడు డబ్బులు ఇస్తే కేసు నుండి తప్పిస్తాము అంటారు ఇలాంటివి నమ్మి డబ్బులు చెల్లించవద్దు అన్నారు. అపరిచితులు మీ వ్యక్తి గత వివరాలు ATM, PIN, ఝా% అడిగిన, బెదిరించిన, డబ్బులు అడిగినా ఇవ్వవద్దు అన్నారు. ATM ™ఎంటర్ల వద్ద సమహం చేస్తాం అని మోసగాళ్ళు నకిలీ ATM కార్డు లు మార్పు చేసి డబ్బులు దోచుకుంటారు అన్నారు.





ఎవ్వరూ అత్యాశకు పోయి నష్టపోవద్దు అన్నారు. మన గ్రామంలోకి గంజాయి లాంటి మత్తు పదార్థాలను రానివ్వద్దు అన్నారు. గంజాయి మత్తులో నేరాలకు పాల్పడుతున్నారు అన్నారు, మనం జాగ్రత్తగా లేకపోతే డ్రగ్స్ మత్తులో విచక్షణ లేకుండా నేరాలకు పాల్పడతారు అన్నారు. గంజాయి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దు, దీని వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు, ధాన్యం రోడ్లపై ఆరబోయవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో DSP శ్రీధర్ రెడ్డి, CI రజిత రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, SI లు అనిల్ రెడ్డి, నవీన్, రాంబాబు సిబ్బంది ఉన్నారు.



# నాణ్యత ప్రమాణాలు పాటిస్తు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్‌గౌడ్**

గండిపేట్(క్రైం మిర్రర్): అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్ అన్నారు. 18వ డివిజన్‌లోని ఓంనగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కాంట్రాక్టర్, కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తు అభివృద్ధి పనులను నిర్వహించాలన్నారు. సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరుకావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగకు ఆహ్వానం



గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 14వ తేదీన 134వ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయనకు ఆహ్వానపత్రిక అందజేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్‌దాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహ్మామాదిగ, మద్దిలేటి మాదిగ, గడ్డం సామెల్‌మాదిగ, గోల్కొండ రాజ్‌కుమార్, పంబాల రాజు, గోల్కొండ లేవిరాజ్, ఎడ్లకాడి చంద్రశేఖర్, కవ్వగూడెం గౌతమ్, జనార్ధన్, బర్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈదులగూడెం అంగన్వాడిలో పోషణపై ప్రత్యేక కార్యక్రమం


క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ: మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్‌కు చెందిన ఈదులగూడెం అంగన్వాడి కేంద్రంలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ, "గర్భిణీ స్త్రీలు గర్భధారణ మొదలుకుని ప్రసవం వరకు 270 రోజుల పాటు పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన శిశువు జన్మిస్తుంది" అన్నారు. అలాగే, బిడ్డ పుట్టిన వెంటనే ఒక్క గంటలోపే ముదటి పాలు (కొలస్ట్రమ్) తాగించాలి. మొదటి ఆరు నెలల పాటు తల్లి పాలను మాత్రమే ఇవ్వాలని, ఆ తరువాత ఏడో నెల నుండి అనుబంధ ఆహారాన్ని ప్రారంభించాలన్నారు. శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మొదటి 1,000 రోజులు-అంటే గర్భం లోపల ఉన్న సమయంలో మొదలుకొని బిడ్డ రెండు సంవత్సరాలు పూర్తి చేసేవరకు ఎంతో కీలకమని ఆమె వివరించారు. ఈ సమయంలో తగిన ఆహారం లేకపోతే బిడ్డల్లో పోషకాహార లోపం రావడంతో పాటు శిశు మరణాలకు దారితీయవచ్చని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ,



అంగన్వాడి టీచర్లు బొందు పార్వతి, సిహెచ్.రామానుజమ్మ, జి.రజిత, ఎం.లలితమ్మ, ఆశా వర్కర్లు నవ్య, స్రవంతి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, కౌమారదశ బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

# భార్యను కత్తితో నరికి చంపిన భర్త





క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :వివాహేతర సంబంధం ఉన్నట్లు అనుమానంతో ఓ భర్త భార్యను కత్తితో నరికి హత్య చేసిన సంఘటన నల్గొండ జిల్లా అడవిదేవలపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. గ్రామస్తులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పూజల బాల సైదులు అదే గ్రామానికి చెందిన నరసకుమారి (30)ను 2012లో వివాహం చేసుకున్నాడు. దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. బాలసైదులు అడవిదేవలపల్లి గ్రామంలో పానీపూరి వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంత కాలంగా భార్య నరసకుమారి ప్రవర్తనపై బాలసైదులకు అనుమానం పెరిగిందని, ఆమెకి వివాహేతర సంబంధం ఉందని ఆరోపణలు చేస్తూ తరచూ గొడవపడుతున్నట్టు తెలుస్తోంది. మంగళవారం రాత్రి ఇద్దరి మధ్య మరోసారి ఘర్షణ ఏర్పడగా, బాలసైదులు తనతో ఉన్న కత్తితో నరసకుమారి తలపై దాడి చేయగా ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రూరల్ సీఐ పి.ఎన్.డి. ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి గువ్వల శివయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలసైదులుపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ వి. శేఖర్ తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
9393446188

ఎడిటోరియల్



# ఒంటిమిట్టలో విభిన్నంగా సీతారాముల కళ్యాణోత్సవం

## నేపాల్ ప్రాంతంలోనే మిథిలా నగరంగా ప్రచారం

ఒంటిమిట్ట రామాలయంలో భిన్నంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. భద్రాచలంతో పాటు దేశమంతా శ్రీరామనవమి వేడుకలు, కళ్యాణోత్సవాలు జరుగుతాయి. కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా నిర్వహిస్తారు. ఒంటిమిట్టలో ఈ నెల 11న సీతారాముల కల్యాణత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందకు ఏర్పాట్లు చేశారు. ఏకశిలానగరిలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న తితిదే ఆధ్వర్యంలో నిర్వహించే కల్యాణోత్సవం ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి పెళ్లి క్రతువులో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారాముల కల్యాణోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఇకపోతే చరిత్రలోకి వెళితే...రాముడి కథే రామాయణం. కేవలం శ్రీ సీతారాముల చరిత్రే అనుకుంటే పొరపాటే. జీవినవిధాన్ని తెలిపే మాహాకావ్యం. రామాయణంలో ప్రధాన ఘట్టాల్లో సీతారాముల కళ్యాణం ఒకటి. అసలు ఈ కళ్యాణం మొదట ఎక్కడ జరిగింది... కౌశల్యా తనయుడు శ్రీరాముడు అయోధ్యలో జన్మించాడు. సీతమ్మ తల్లి మిథిలానగరంలో జన్మించింది. రాముడి మామగారైన జనకుడు పాలించిన రాజ్యమే మిథిలా నగరం. బీహార్ నుంచి నేపాల్ వరకూ ఈ మిథిలా రాజ్యం విస్తరించి ఉందని చెబుతారు. ఈ రాజ్యాన్ని విదేహ రాజ్యం అని కూడా పిలిచేవారట. ఆ పేరుమీదే సీతాదేవికి వైదేహి అనే పేరువచ్చింది. అప్పట్లో జనకుడు ఉన్న రాజధానే ప్రస్తుతం నేపాల్లో ఉన్న జనక్ పూర్ అని ప్రజల నమ్మకం. సీతాదేవి జన్మించిన ప్రాంతం ఇదేనన్న విషయం కాలక్రమేణా ప్రజలు మర్చిపోయారు. సుర్కిశోర్దాస్ అనే సన్యాసికి 1657లో ఇక్కడ సీతాదేవి విగ్రహాలు లభించడంతో, ఇక్కడి ప్రజలు తమ చరిత్రను తిరిగి గుర్తుచేసుకోవడం మొదలుపెట్టారు. ఆ చరిత్రకు చిహ్నంగా 1910లో వృషభాను అనే నేపాల్ రాణి 'జానకీ మందిర్' పేరుతో ఓ ఆలయాన్ని నిర్మించారు. వేల గజాల విస్తీర్ణంలో, 150 అడుగుల ఎత్తున్న ప్రాకారంతో, పాలరాతి గోడలూ, అద్దాల మేడలతో నిర్మించిన ఈ ఆలయానికి అప్పట్లో తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చయిందట. అందుకనే ఈ ఆలయానికి 'నౌ లాఖ్ మందిర్' అన్న పేరు కూడా ఉంది. జానకీమందిర్ నిర్మించిన ప్రాంతంలోనే సీతాదేవి శివ ధనుస్సుని పూజించిందని చెబుతారు. సీతారాముల కళ్యాణం జరిగింది కూడా ఈ స్థలంలోనే అని భక్తుల విశ్వాసం. అందుకనే జానకీమందిరంలోని నైరుతి దిక్కున పెద్ద వివాహ మండపాన్ని నిర్మించారు. ఏటా మార్గశిర మాసం శుక్ల పంచమి రోజున ఇక్కడ వైభవంగా సీతారామ కళ్యాణం నిర్వహిస్తారు. ఆ రోజే సీతారాముల వివాహం జరిగిందని అక్కడి ప్రజల నమ్మకం. కానీ తెలుగువారు శ్రీరామనవమి రోజునే ఆయన కళ్యాణం నిర్వహించుకోవడం ఇక్కడి ఆనవాయితీగా వస్తోంది. ఈ జనక్ పూర్ కి 18 కిలోమీటర్ల దూరంలో 'ధనుషధామ్' అనే ప్రాంతం ఉంది. రాముడు విరిచిన శివుని ధనుస్సు ఇక్కడే పడిందని భక్తుల విశ్వాసం. ఇంతకీ చెప్పేదేంటంటే రాముడి కళ్యాణం జరిగిన ప్రదేశమే జనక్ పురి. నేపాల్ వెళ్లినవారిలో శ్రీరామచంద్రుడి భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటారు. గతంలో నేపాల్ పర్యటనకు వెళ్లినప్పుడు ప్రధాని నరేంద్రమోదీ కూడా ఈ ఆలయాన్ని దర్శించుకున్నారు.అప్పడు ఈ ఆలయం ప్రత్యేకత గురించి పెద్ద చర్చే జరిగింది.

# సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ సన్నద్ధం


## సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి

## పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీమ్

## డీజీపీ జితేందర్ వెల్లడి

వాణిజ్య రంగంలో మారుతున్న సవాళ్లకు తగిన విధంగా స్పందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ముందడుగు వేస్తోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ముఖ్యంగా సైబర్ ఫ్రాడ్ నేరాలను అరికట్టేందుకు ఐజీ ర్యాంక్ అధికారిని ప్రత్యేకంగా నియమించామన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీ-మ్ను ఏర్పాటు చేయడం, వారి ప్రయాణ సౌకర్యార్థం షీ షటిల్ బస్సులు అందుబాటులోకి తేవడం వంటి చర్యలను వివరించారు. తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో మెరుగైన పోలీస్ నిఘా , ప్రజా భద్రతపై రాష్ట్ర డీజీపీ జితేందర్తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంకేతిక పోలీసింగ్, సైబర్ భద్రత, మహిళా ఉద్యోగుల రక్షణ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల భద్రతా సహకారంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీజీపీ జితేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల మధ్య భద్రత విషయంలో అంతరాన్ని తగ్గించడమే ఈ సమావేశ ఉద్దేశం అన్నారు. పరిశ్రమల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు-న్నామన్నారు.

ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబురించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు.




# అప్పులతో ఎంతకామీ పాలన !

సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగగమించేవి. కనీస మౌళిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ధి చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు

అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాల్సిఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. ప్రతిదానికి కేంద్రంపై చేయిసాచకుండా సొంతంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.

# మద్యం ఆదాయం తాకట్టుతో 32 వేల కోట్ల అప్పు

## నకిలీ బ్రాండ్లతో సొంత వ్యాపారానికి తెర

## గత జగన్ ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర నష్టం

## ఎక్సైజ్ అధికారుల సమీక్షలో మంత్రికొల్లు రవీంద్ర



తిరుపతి,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ):గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారంటూ ఏపీ అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావెరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.. ఈ సమావేంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2014-19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశాం.. కానీ, 2019- 24 మధ్య కాలంలో ఐదేళ్లుఎ క్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్చిన్నం చేశారు. రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారు. మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారు అంటూ విరుచుకుపడ్డారు.. ఇక, గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి అన్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది.. సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. నాసిరకం సొంత బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, పలువురు కిడ్నీ, లివర్ సమస్యల బారిన పడ్డారని విమర్శించారు.. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా నాసిరకం బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగింది. 6 రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టాం.. పాత బ్రాండ్లను తిరిగి పునరుద్ధరించాం. 350కి పైగా బ్రాండ్లు ఏపీలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు.. మద్యం ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేయడం వలన అక్రమ రవాణా ఆగింది అన్నారు కొల్లు రవీంద్ర. గతంలో ఉన్న బెల్టు షాపులపై కూడా చర్యలు తీసుకోవడంతో దాదాపు నిర్మూలించాం.. గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను విచ్చిన్నం చేసి న్ఫోర్స్మెంట్ కూడా సరిగా లేకుండా పోయింది. నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటు-న్నాం అని వెల్లడించారు.. గంజాయి నిర్మూలన కోసం హోమ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు-చేసుకున్నాం.. టూరిజం పెంపు కోసం 3స్టార్ హోటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నాం.. గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు- పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారు.. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారు. క్యాష్ అండ్ క్యారీ.. విధానంతో దాదాపు లక్ష కోట్ల లావాదేవీలు జరగడంపై సీఐడీ విచారణ జరుగు తోందన్నారు.. కానీ కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ అందుబాటు-లో ఉంచి పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. మరోవైపు ఆన్ లైన్ ఇండెంట్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో పారదర్శకతకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

# వృద్ధిరేటులో అట్టడుగున తెలంగాణ

## కాంగ్రెస్ నిర్వాకంపై మండిపడ్డ కెటిఆర్



జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు. సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. ఇక జీవితంలో ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు.. మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సముద్ర అలలకు దెబ్బతిన్న బోటు

శ్రీకాకుళం: గత మూడు రోజులు నుండి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీణ ప్రభావం వలన సముద్రంలో అలలు తాకిడికి శ్రీకాకుళం జిల్లా లక్కివలస పంచాయతీ గెద్దలపాడు గ్రామానికి చెందిన శ్రీరంగం వీరాస్వామికి చెందిన ఇంజిన్ బోటు-పూర్తిగా ధ్వంసమైంది. విషయం తెలుసుకున్న మత్స్యక అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. అల్పపీడనం ప్రభావం వలన బోటు-ను లంగరు వేశారు. అలలు తాకిడి ఎక్కువ అయి బోటు- పూర్తిగా ధ్వంసం అయ్యిందని మత్స్యకారులు తెలిపారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం-ఎస్ఐ యాదయ్య

## ప్రజల దాహన్ని తీర్చే కార్యక్రమం చాలా గొప్పది.

## వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్ రాములు సహకారంతో ప్రారంభం..






**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** వివిఆర్ ఫౌండేషన్ సహకారంతో వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చింతపల్లి ఎస్ఐ యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిఆర్ ఫౌండేషన్ సహకారంతో, ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ యాదయ్య, వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్ రాములు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ యాదయ్య మాట్లాడుతూ, వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన ప్రెస్ క్లబ్ సభ్యులను, వారికీ సహకరించిన వివిఆర్ ఫౌండేషన్ వారిని ఆయన అభినందించారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వెంకట్ రాములు మాట్లాడుతూ, ప్రజలకు తన వంతు సేవలు అందించటం సంతోషంగా ఉందని, ప్రజల దప్పిక తీర్చే అవకాశం తనకు వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.. ప్రజలకు తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు.. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కుంభం పుల్లారెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి మురళి, గోవింద్ రవి, వెన్నం శేఖర్, పున్నం భీమేశ్వర్, ఖలేద్, ఎర్ర జగన్, నల్ల శంకర్, ఉప్పల యాదయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అలీ, గౌరవ అధ్యక్షులు బాబన్న, కోశాధికారి గోవిందు ప్రసాద్, కమిటీ సభ్యులు సతీష్, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో గోమాత వద పట్టీ పట్టనట్లు అధికారులు

కోదాడ, ఏప్రిల్ 09(క్రైమ్ మిర్రర్): కోదాడ పట్టణ పరిధిలో నిర్భయంగా పగటి పూటనే నడి రోడ్ మీదనే ఆవులను వధిస్తున్నారని, కఠిన చర్యలు తీసుకొని నిరోధించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు మున్సిపల్, పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. కోదాడ పట్టణంలో ఆవుని కోసిన ఒక సంఘటనలో ఇరుగు పొరుగున నివాసం ఉన్న వ్యక్తులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ కమీషనర్ దిగువ అధికారులకు చెప్పి, అంతటితో తన బాధ్యత పూర్తైనట్లు వ్యవహరించారని ఆరోపించారు. పొరుగు వారు ఫిర్యాదు చేసారని తెలిసి ఆవుని కోసిన వారు ఫిర్యాదు చేసిన కుటుంబంలోని మహిళల మీద దాడి చేసి కొట్టారని, దాంతో వారు వెళ్ళి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ నేటి వరకు పోలీస్ లు స్పందించలేదని ఆరోపించారు. చట్టవిరుద్ధ పనులను నిరోధించాల్సిన మున్సిపల్, పోలీస్ స్థానిక అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, మరోప్రక్కన స్వచ్ఛందంగా బాధ్యత గల పౌరులుగా ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక అధికారులు స్పందించకుంటే సమాజంలో ఘర్షణలు మరింతగా పెరిగే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేసారు. కనుక మున్సిపల్, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని, ముఖ్యంగా కోదాడలో ఆవుల వధను తక్షణమే నిరోధించాలని విజ్ఞప్తి చేసారు.కోదాడ పట్టణ పరిధిలో నిర్భయంగా పగటి పూటనే నడి రోడ్ మీదనే ఆవులను వధిస్తున్నారని, కఠిన చర్యలు తీసుకొని నిరోధించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు మున్సిపల్, పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. కోదాడ పట్టణంలో ఆవుని కోసిన ఒక సంఘటనలో ఇరుగు పొరుగున నివాసం ఉన్న వ్యక్తులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ కమీషనర్ దిగువ అధికారులకు చెప్పి, అంతటితో తన బాధ్యత పూర్తైనట్లు వ్యవహరించారని ఆరోపించారు. పొరుగు వారు ఫిర్యాదు చేసారని తెలిసి ఆవుని కోసిన వారు ఫిర్యాదు చేసిన కుటుంబంలోని మహిళల మీద దాడి చేసి కొట్టారని, దాంతో వారు వెళ్ళి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ నేటి వరకు పోలీస్ లు స్పందించలేదని ఆరోపించారు. చట్టవిరుద్ధ పనులను నిరోధించాల్సిన మున్సిపల్, పోలీస్ స్థానిక అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, మరోప్రక్కన స్వచ్ఛందంగా బాధ్యత గల పౌరులుగా ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక అధికారులు స్పందించకుంటే సమాజంలో ఘర్షణలు మరింతగా పెరిగే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేసారు. కనుక మున్సిపల్, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని, ముఖ్యంగా కోదాడలో ఆవుల వధను తక్షణమే నిరోధించాలని విజ్ఞప్తి చేసారు.



# కోర్ర తండ బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరణ

సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 09(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్, మండలంలోని కోర్ర తండ బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు సుర్వీ రాజు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు, కాంగ్రెస్ చెప్పినటువంటి 2500 మహాలక్ష్మి పథకం,4000 పింఛన్ వృద్ధులకి, వికలాంగులకి 6000 పెన్షన్ ఇస్తానని చెప్పి ప్రజలని మభ్యపెట్టి అధికారం లోకి ఇన్ని రోజులు కావొస్తున్న కాలం చెల్లిన మాటలతో అధికారం చెలయిస్తూన్నారని, హామీలు ఇచ్చేదాకా బిజెపి పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కోర్ర శోభన్,మాజీ జిల్లా కార్యదర్శిసూరపల్లి శివాజీ ,కోర్ర నరేందర్ ,కోర్ర శంకర్ ,కోర్ర సురేందర్,తంగేళ్ల సత్తయ్య ఆత్కూరి రాములు, కోర్ర జగన్ , కోర్ర శంకర్, కోర్ర జెల్ సింగ్,గుండె మల్లేష్, తల్లోజు నవీన్ చారి,పెటుగాళ్ళ నాగరాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై గ్రామాలలో అవగాహన సదస్సు

### ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్

క్రైమ్ మిర్రర్, నాంపల్లి: భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా శాఖ పిలుపు మేరకు బుదవారం నాంపల్లి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ ఆధ్వర్యంలో జరిగిన క్రియాశీలక సభ్యుల సమావేశానికి ముఖ్య వక్తగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 10, 11, 12 తేదీలలో ప్రతి గ్రామంలో గామ్ చలో బస్తి చలో అభియాన్ కింద ప్రతి గ్రామానికి ఒక ముఖ్య వక్త ని ఆ గ్రామానికి పంపించి ఆ వక్త సుమారు ఎనిమిది గంటల పాటు పర్యటించి, పార్టీ నిర్దేశించిన బూత్ కమిటీల ఎన్నిక, పార్టీ జెండా ఆవిష్కరణ వివరాలు, వాజ్ పేయ్ శతజయంతి ఉత్సవాల పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేరు పైన ఆ గ్రామాలలో ఉన్నటువంటి యువకుల తోటి గ్రామ పెద్దల తోటి మేధావుల తోటి కుల సంఘ నాయకుల తోటి అవగాహన సదస్సులు నిర్వహించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో, వార్డు మెంబర్ గా, సర్పంచ్ గా, ఎంపీటీసీ గా అవకాశం ఉన్నచోట ప్రతి కార్యకర్త పోటీ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టిమోర్చ రాష్ట్ర కోశాధికారి వర్త్యా శంకర్ నాయక్, బి జె వై ఎం రాష్ట్ర నాయకులు పాన గంటి మహేష్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు చల్ల మల్ల కాంతారెడ్డి, బి జె వై ఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ఓబీసీ మోర్చ నాంపల్లి మండల అధ్యక్షులు పంగ ఈశ్వర్, బి జె వై ఎం మండల ఉపాధ్యక్షులు మార పాకుల శివ, నాంపల్లి బూత్ అధ్యక్షులు తిప్పని శ్రీధర్ రెడ్డి పెద్దాపురం బూత్ అధ్యక్షులు పోలేని ప్రశాంత్ కూరాకుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# గ్రంథాలయాలతో జ్ఞాన సంపద

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

క్రైమ్ మిర్రర్, తుర్కయంజాల్ : గ్రంథాలయాల ఏర్పాటుతో ప్రజల్లో జ్ఞాన సంపద పెంపొందుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్‌లో అమేజాన్ సహకారంతో నిర్మిస్తున్న గ్రంథాలయానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను చదువులకు నిలయంగా మార్చేందుకు గ్రంథాలయాలను ఏర్పాటే మార్గమన్నారు. తులేకలాన్‌లో గ్రంథాలయం నిర్మిస్తున్న అమేజాన్ సంస్థవారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, మాజీ సర్పంచ్ బత్తుల రాంరెడ్డి, సత్తు శశాంక్ రెడ్డి, సీనియర్ నాయకులు దోమ సుదర్శన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు కోడూరు పాండు, బోడ మహేందర్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ సెక్రటరీ బోడ విజయ్, పి.జంగయ్య, తిరుమల్ రెడ్డి, సాయి, పాండు, శివ, ప్రభు, సంజీవ, శ్రీను, చింటూ రెడ్డి, జక్కుల మల్లేష్, అచ్చన బీరప్ప, బండి దాసు, శంకర్, యాదయ్య, నరసింహ, విష్ణువర్ధన్ రెడ్డి, బుగ్గయ్య, అంజయ్య,, బుజరామయ్య, బండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ మండలంలో ఉన్నటువంటి ప్రై వేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నిర్వహిస్తే యాజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ అన్నారు. కొన్ని పాఠశాలలు తమ పాఠశాల పేరు చివరన తోకలను తగిలించుకున్నారని వాటిని వెంటనే తొలగించాలన్నారు. అదే విధంగా కొందరు సీబీఎస్‌ఈ కర్రీక్యూలం పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అలాంటి బోర్డులను వెంటనే తొలగించాలన్నారు. అనుమతులు లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్చవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశబూరు. సీబీఎస్‌ఈ అనుమతులు ఉన్న పాఠశాలలు కేలవం 11 మాత్రమే ఉన్నాయన్నారు. అవి భారతీయ విద్యా భవన్, మహేష్ విద్యాభవన్, గ్రీన్‌విచ్ అకాడామీ, డిల్లీ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, సోలిటాట్ స్కూల్, బిడ్జీ హై స్కూల్, ఎడిఫై స్కూల్, గేట్‌వే, లోటస్ నేషనల్ స్కూల్, ఓలీవ్ మౌంట్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం ఇవి సీబీఎస్‌ఈ అనుమతులు ఉన్న పాఠశాలలు మిగిలిన పాఠశాలలు అన్నీ కూడా స్టేట్ సిలబస్ సంబంధించినటువంటి పాఠశాలలు అన్నారు. తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గమనించాలన్నారు. అదే విధంగా ఏ పాఠశాలలో కూడా స్టేషనరీ ఐటమ్స్ ఏమి కూడా అమ్మడానికి వీలు లేదన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

### సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు డి.జగదీష్

గండిపేట్(క్రైం మిర్రర్): పేద ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మోయలేని భారాన్ని మోపుతుందని సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్ చేశారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేసన్ పరిధిలోని కాళీమందిర్ చౌరస్తాలో సీపీఎం మండల కార్యదర్శి డప్పు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పేద మహిళలకు పొగరహిత వంట అవకాశాన్ని అందించాలన్న ఉద్దేశంతో 2016లో పీఎం ఉజ్వల యోజన కట్టెల పొయ్యిలో వండే మా తల్లులకు గౌరవంగా చిన్న ఉద్దేశం అని కూడా చెప్పారు. ఇప్పుడు అదే తల్లులపై బండ రూపంలో భారం మోపారన్నారు. ఇప్పటికే రోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలలతో సామాన్య జనం పౌష్టికాహారానికి దూరమవుతున్నారన్నారు. అభివద్ధి ముసుగులో భారం మోపాలని చూస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ విషయమై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఉద్యమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

## సీపీఎం మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్



**క్రైమ్ మిర్రర్, తుర్కయంజాల్ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్ డిమాండ్ చేశారు. తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నాగార్జునసాగర్ రహదారిపై సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడాయిల్ ధరలు 2024 నుంచి క్రమంగా తగ్గుతూ ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయనీ కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ, సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తువుల ధరలపై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి, కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై మరింత భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతూ వారి కొనుగోలు శక్తి క్షీణించిందనీ ఈ క్రమంలో ఇలా ధరలు పెంచుకుంటూ పోతే ప్రజల జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్ల రూపాయలు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని నారీ శక్తి గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలకు మహిళల గోడు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రతిఘటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ, ఇల్లూరి భాస్కర్, బడుగు మాల్యాద్రి, నాయకులు ఎన్ యాదగిరి, గనిపల్లి రాములు, మద్దెల యాదయ్య, జక్క హనుమంత్ రెడ్డి, గుండా బాలరాజ్, బండ బీరప్ప, మధుకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు



# ఉద్యమకారుల హామీలు ప్రభుత్వం నెరవేర్చుతుంది

### ఎలాంటి అపోహలు వద్దు: ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

### టీయూఎఫ్ ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్, తుర్కయంజాల్ :** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ తప్పకుండా నెరవేర్చుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఉద్యమకారులు కలిశారు. ఈనెల 21న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో జరగబోయే ప్లీనరీ పోస్టర్‌ను ఎమ్మెల్యే రంగారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తప్పకుండా నెరవేర్చుతుందని, ధైర్యంగా ఉండాలని ఉద్యమకారులకు రంగారెడ్డి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారింగుల నరేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేష్ కుమార్, దక్షిణ తెలంగాణ కన్వీనర్ దుగ్గాని శ్యామల, ఇబ్రహీంపట్నం ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ నక్క జంగయ్యగౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అందేకార్ బాబూలాల్, మాజీ కౌన్సిలర్ నక్క శివలింగంగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్‌మామ, ముత్యాల రాజశేఖర్ పాల్గొన్నారు.

# ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ పిఅండ్‌టి కాలనీలో వేసవి కాల నీటి ఎద్దడిని ఎదుర్కొవడానికి క్యాన్ నెంబర్ కలిగిన ప్రతి ఇంటికి 500 రూపాలకే 5 వేల లీటర్ల నీటి ట్యాంకర్ సరఫరా చేసే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంచినీటి సెంటర్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఈ సదుపాయం వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్‌చంద్ర, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పద్మావతిపాపయ్యయాదవ్, సాగర్‌గౌడ్, ఖాజా, శ్రీనాథ్ రెడ్డి, సంగారెడ్డి,నదీమ్, అంతారం నరేష్, సుమన్, రాజు తదితరులు పాల్గొన్నారు.






# తడి, పొడి చెత్తను వేరు చేసి అందించాలి

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణ కార్మికులకు అందించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కె.కె.ఫెస్%-%2లో ఇంట్లో నుంచి వచ్చే రోజు వారి చెత్తను తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోకి ఇవ్వాలని స్థానికులకు అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం నిషేధించి స్వచ్ఛ బండ్లగూడ జాగీరు కోసం సహకరించాలని తెలిపారు. 2వ డివిజన్‌లోని గాయత్రీనగర్ కాలనీలో స్వీపింగ్, 4వ డివిజన్‌లోని మాధవినగర్ కాలనీలో డోర్ టూ డోర్ చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించారు. శానిటరీ జవాన్లు రామాంజులు, రాము తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్ లపై పోలీసుల అవగాహన



క్రైమ్ మిర్రర్ తుంగతుర్తి: ఆన్‌లైన్ బెట్టింగ్ పాల్పడుతూ డబ్బులు పోగొట్టుకుంటున్నారని, ఆన్‌లైన్ బెట్టింగ్లకు, అసాంఘిక కార్యక్రమాలకు యువత బానిసలు కావద్దని పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినూత్న ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో రామాలయం సెంటర్ లో ఆటో డ్రైవర్ల తో పాటు గ్రామస్తులకు, యువకులకు సైబర్ నేరాలు బెట్టింగ్ ల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట డిఎస్పి పార్థసారథి మాట్లాడుతూ... యువత బెట్టింగు లు, ఆన్లైన్ యాప్ ల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఫేస్‌బుక్, ఇనిస్టాగ్రామ్ వంటి సామాజిక మధ్యమంలో వస్తున్నవ వాటిని నమ్మొద్దన్నారు. చాలామంది బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకొని ప్రాణాలను తీసుకుంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం చే రోడ్డు భద్రత, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు బెట్టింగ్ యాప్ లపై కళాకారుల ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది,వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ సత్కరించిన తుర్క కాశ కార్మిక సంఘం నాయకులు



**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 09(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ నీ హైదరబాద్ లోని వారి నివాసంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల తుర్కకాశ కార్మిక సంఘం కమిటీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి గజ మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం తుర్క కాశ కార్మికులు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తుర్క కాశ కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించి కార్మికులను గుర్తించి బండలు కొట్టుకుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న తుర్కా కాశ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ని కోరుతూ రాబోయే రోజుల్లో తమ గొంతు చట్ట సభలలో మా కార్మికులు పడే కష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి గట్టిగా వినిపించి తుర్క కాశ కార్మికులు బండలు కొట్టే సమయంలో ప్రమాదం జరిగినప్పుడు ఎక్స్ గ్రేషియా కల్పించాలి అని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలి అని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో త్వరలో ఏర్పడే మంత్రివర్గ విస్తరణలో మీకు తప్పకుండా మంత్రి పదవి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ రాష్ట్ర మంత్రివర్గంలో ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి చోటు కల్పించి మైనార్టీ వర్గాలకు న్యాయం చేకూర్చాలని కోరడం జరిగింది.ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కార్మికుల నాయకులతో మాట్లాడుతూ తుర్క కాశ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి చట్టసభలలో కార్మికుల సమస్యల పై నా గొంతు కార్మికుల పక్షాన వినిపించి కార్మికులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకునే విధంగా కృషి చేస్తానని తెలియపరచారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తుర్క కాశ కార్మిక సంఘం అన్ని జిల్లాల కమిటీల అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఎదురు లేని శక్తిగా ఎదుగుతుంది

### మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందేలా శ్రీరాములుయాదవ్





గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రోజు రోజుకు ఎదురులేని శక్తిగా ఎదుగుతుందని మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందేలా శ్రీరాములుయాదవ్ అన్నారు. అన్నారు. కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు అడికే జనార్ధన్ అధ్యక్షతన డివిజన్ క్రియాశీలక సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందేలా శ్రీరాములుయాదవ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సాధించిన విజయాలు త్రిబుల్ తలక్, 370 ఆర్టికల్, పార్లమెంట్‌లో విజయం సాధించిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తదితర వాటిపై సమీక్షించారు. అభివృద్ధి సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జోగి రవి, బుచ్చిరెడ్డి, జగన్, సంతోష్‌గౌడ్, సి.హెచ్.వెంకటరమణగుప్తా, నర్సిరెడ్డి, వల్లూరి శ్రీనివాస్, వినయ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాజ్‌కుమార్, బొల్ల రామకష్ణ, శ్రావణ్‌కుమార్, మన్మోహన్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, గూడూరి అంజి, మహిళా నాయకురాళ్లు ఉడుత లక్ష్మీ, అరుణ్, సచిన్, శంకర్‌రెడ్డి, బండి నరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి




## గ్రామాలలో సీపీఎం నిరసనలు

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో జప్తివీరప్పగూడెం, అట్లాప్,యాద్గార్ పల్లి, బాదలాపురం గ్రామాలలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.కేంద్రప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరల పై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి, కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని మహిళల ఆర్థిక ప్రయోజనాల గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళలు మళ్లీ కట్టెల పొయ్యి పెట్టుకొని వంట చేసుకుని పరిస్థితి కల్పిస్తున్నదని ఆయన అన్నారు. ప్రస్తుతం సిలిండర్ ధర పెంచడం వలన గృహ వినియోగదారులుపై అదనంగా భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కన్నెకంటి రామకృష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, వస్కుల సూర్యం, సీతారాములు, నీరజ, నాగరాజు, ఆంజనేయులు,నాగ హుస్సేన్, వెంకన్న, నరేష్, చిరంజీవి పాల్గొన్నారు.



## బీజేపీతోనే దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి

### రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జి, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ లు

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : భారతీయ జనతా పార్టీతోనే దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జి, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ లు అన్నారు. బుధవారం అత్తాపూర్ డివిజన్ క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ..పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గావ్ చలో గర్ చలో అనే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా గుడులు,బడులు స్వచ్ఛభారత్ చేయాలని కోరుతూ చెప్పారు.ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్, మల్లారెడ్డి, వై శ్రీధర్, ఎం కొమురయ్య, డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, కే సుధాకర్, ఆర్ రాజశేఖర్, ఎన్ రమేష్, జయానంద రెడ్డి, విజయ్ కుమార్, బాల్ రెడ్డి, కిరణ్, కిట్టు, జగన్, వెంకట్ రెడ్డి, శశికాంత్ శర్మ, విజయ, స్వామి, ముఖేష్, రాజు పైల్వాన్, సరితా రెడ్డి, గాయత్రి, అనురాధ, విజయ, శేఖర్ శెట్టి, విశాల్ శర్మ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలి :సీడీపీఓ కవిత



గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ) పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని సీడీపీఓ కవిత పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్, శేర్లింగపల్లి ప్రాజెక్టు మైలర్ దేవ్ పల్లి సెక్టార్ లక్ష్మి గూడ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ కవిత, సూపర్వైజర్ పద్మజా హాజరయ్యారు.ఈ సందర్భంగా, సీడీపీఓ కవిత మాట్లాడుతూ, “బిడ్డ జీవితంలో 1000 రోజుల వ్యవధి జీవితకాల ఆరోగ్యానికి, అభివృద్ధికి పునాది. గర్భం ధరించిన రోజు నుండీ, బిడ్డ రెండేళ్ల వరకు గడిచే దశ అతని భవిష్యత్తును నిర్ణయిస్తుంది” అని తెలిపారు. గర్భిణీ దశలో గర్భిణీలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, అందులో పాలు, గుడ్లు, ఆకు కురలు, మాంసకృత్తులు, పప్పుదినుసులు, ఐరన్ మాత్రలు, విటమిన్లు, ప్రోటీన్స్ ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. అలాగే, గర్భిణీలు తమ బరువు మరియు ఎత్తు గురించి కూడా మంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని అన్నారు. సూపర్వైజర్ పద్మజా మాట్లాడుతూ, “వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి. నిర్ణీత సమయానికి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం” అని గర్భిణీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ, అంగన్వాడీ టీచర్లు వినోద, చంద్రకళ, సాయి ప్రసన్న, ఆశవర్కర్ అశ్విని, హెల్పేర్లు అలివేలు, ఉమా, డివిజన్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: నియోజకవర్గంలో బుధవారం జరిగిన పలు వివాహా వేడుకలలో శుభకార్యాల్లో పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్,పరిగి మాజీ ఎంపీపీ అరవింద్ పంతులు, దోమ మండల మాజీ జెడ్పీటిసి నాగి రెడ్డి, పరిగి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్,పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, జేఏసీ నాయకులు రవి, పరిగి మున్సిపల్ కౌన్సిలర్ వారాల రవి,మిట్టకోడూరు ఎంపీటీసీ మాణిక్యం,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత..

### విభజించి పాలించడమే బిజెపి నైజం..

### సన్న బియ్యం పంపిణీ పేద కుటుంబాలకు వరం లాంటిది..

### సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది

### పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని దోమ మండలం గుండాల గ్రామంలో బుధవారం స్థానిక నాయకులతో కలిసి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. అలాగే దోమ మండలం గుండాల,కొత్తపల్లి, దాదాపూర్ గ్రామాలలో జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలోని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని, విభజించు పాలించు అనే నినాదంతో బిజెపి రాజ్యాంగాన్ని విచ్చిన్నం చేయడానికి చూస్తున్నదని వారు తెలిపారు.ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద కుటుంబాలకు సన్న బియ్యం అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు.భారతదేశం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉందని ఎన్నో త్యాగాలు చేసి నిర్మించుకున్న ఈ దేశంలో రాజ్యాంగాన్ని వాటి ఉద్దేశాన్ని మహనీయుల గొప్పతనాన్ని మరుగున పడే విధంగా కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.వాస్తవాలను ప్రజలకు తెలియ చేయడానికి జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం చేపట్టామనిఏ ఎమ్మెల్యే తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తున్న తీరు గురించి వివరించారు.పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువత ఉపాధి కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.దరఖాస్తు గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, యాదయ్య దోమ పిఏసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి జగత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉట్లపల్లి పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ: విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం వహించిన ఉట్లపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పెసర యాదగిరిపై సస్పెన్షన్ వేటు పడింది. మిర్యాలగూడ మండలానికి చెందిన యాదగిరిని విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి ఏప్రిల్ 7న అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.వివరాల ప్రకారం, గ్రామపంచాయతీ విధుల్లో భాగంగా గ్రామానికి చెందిన రజియా, ఇరుగుదిండ్ల లక్ష్మమ్మల నివాస గృహాల మోటేషన్ ప్రక్రియలో ఆయన తగిన ఆధారాలు లేకుండానే 2020 డిసెంబర్ 30న రివిజన్ రిజిస్టర్లో మార్పులు చేసినట్టు గుర్తించారు. వచ్చిన ఫిర్యాదులపై అధికారుల నిర్వహించిన విచారణలో యాదగిరి వైఖరికి సంబంధించి నిర్లక్ష్య ధోరణి స్పష్టమవడంతో, శాస్త్రోక్తంగా ఆయనను సస్పెండ్ చేసినట్లు జిల్లా అధికారులు తెలిపారు.

## చిల్వాకోడూర్ గ్రామంలో పోషక పక్షం కార్యక్రమము నిర్వహించిన ఐసిడియస్ సూపర్ వైజర్ జానకి...!



జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలో గర్భిణులకు బాలింతకు రెండు సంవత్సరాలు లోపు చిన్నారుల ఎత్తు బరువు బీసీ గ్రోత్ నమోదు. మొదటి 1000 రోజులో ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు గర్భం దాల్చిన నుండి చిన్నపిల్లలు రెండు సంవత్సరాలు వరకు గర్భిణీ 9 నెలలు 270 రోజులు రెండు సంవత్సరాల వరకు పిల్లలకు ఇలా మొత్తం 1000 రోజుల ప్రాముఖ్యతను గర్భవతులకు బాలింతలకు ఏడు నుంచి రెండు సంవత్సరాల పిల్లల తల్లులకు తెలియజేయడం జరిగింది గర్భవతి దశ నుండి రెండు సంవత్సరాల వరకు బిడ్డ ఎదుగుదల గురించి, గర్భవతుల ఎత్తులను బరువులను చూడడం జరిగింది మరియు పిల్లల బరువులను ఎత్తులను ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో చూపించుకోవాలని తల్లులకు వివరించి చెప్పడం జరిగింది.కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్ వైజర్ జానకి అంగన్వాడీ కార్యకర్తలు :- కే.విజయలక్ష్మి ఎస్.గంగాభవాని, జి.నర్మద అయ్యలు ఎన్. జమున శ్రీలత, లక్ష్మి . హెల్త్ సిబ్బంది సూపర్ వైజర్ సత్యనాధయణ, ఏఎన్ఎం ‘సుమలత ఆశలు ఏ. వకుళ జి .స్వప్న, గర్భిణులు , బాలింతలు, తల్లలు, పిల్లలు పాల్గొన్నారు.

## మొయినాబాద్ పీఎస్ పరిధిలో ముజ్రా పార్టీ పై దాడులు చేసిన ఎస్ఓటీ పోలీసులు

### ఏడుగురు అమ్మాయిలు,14మంది పురుషులు అరెస్ట్

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):జన్మదిన పార్టీ ముసుగున నిండా మద్యం మత్తులో ముజ్రా పార్టీలో విచ్చల విడిగా నృత్యాలు చేస్తున్న 21మందిని ఎస్వోటీ పోలీసులు బుధవారం తెల్లవారుజామున అరెస్ట్ చేశారు.మొయినాబాద్ మండలం ఎత్బార్పల్లి రెవెన్యూలోని హాలిడే ఫామ్ హౌస్ లో ముజ్రా పార్టీ ఏర్పాటు చేసి అమ్మాయిలతో అసభ్యంగా డ్యాన్సులు చేస్తున్నట్లు పక్కా సమాచారం మేరకు ఎస్వో టీ పోలీసులు దాడులు చేశారు.వారిలో ఏడుగురు యువతులు,14మంది పురుషులు ఉండగా వారిని స్థానిక పోలీస్ స్టేషన్ ల్లో అప్పగించారు.పార్టీ కోసం తీసుకొచ్చిన మద్యం,70 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ పార్టీ



కోసం పశ్చిమ బెంగాల్,ఇతర రాష్ట్రాలకు చెందిన యువతులను తీసుకొచ్చారని ప్రాధమికంగా పోలీసులు గుర్తించారు.ఈ మేరకు పలు ఎక్సైజ్ ఆక్ట్ ల కింద నమోదు



చేసి పై అధికారుల సూచనల మేరకు దర్యాప్తు చేపట్టామని సీఐ పవన్ కుమార్ రెడ్డి మీడియా ముఖంగా తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption



# రైతులకు అవగాహన కల్పించాలి

**ఎమ్మెల్యే వేముల వీరేశం**

**ఐకెపి కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మండలంలో ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఐకెపి కేంద్రాల ప్రారంభించిన కలెక్టర్ నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తీసుకొచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలి. తేమ,తాలు లేకుండా నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం నాడు చిట్యాల మండలం,వెలిమినేడు, పెదకాపర్తి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అలాగే వెలిమినేడులో 22 లక్షల నిధుల తో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి ప్రారంభించి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలులో భాగంగా 384 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,అన్ని కొనుగోలు కేంద్రాలలో తాగునీరు,ఓ ఆర్ఎస్ పాకెట్లు,టెంటు,కుర్చీలు వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని, అధికారులు,సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.నకిరేకల్ నియోజకవర్గంలో మొత్తం 50 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా,45 దొడ్డు ధాన్యం కేంద్రాలు,5 సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం సాధారణ ధాన్యం రకానికి ప్రకటించిన మద్దతు ధర రూ 2300/-, గ్రేడ్ "ఏ" రకానికి క్వింటాలుకు రు.2,320/- తో పాటు,సన్న ధాన్యానికి రు.500 బోనస్ ను పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు తాలు, తేమ లేకుండా ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని నిర్వాహకులు ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని,రైతులకు రెండు,మూడు రోజుల్లో ధాన్యం అమ్మిన డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో జమ అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని,నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యానికి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువపత్రాలు ఇవ్వాలని అన్నారు.రైస్ మిల్లర్లు, రైతులకు తాలు,తేమ సమస్యలు రాకుండా ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ మిషన్లు ఏర్పాటు చేశామని, అంతేకాక మాన్యువల్ ప్యాడీ క్లీనింగ్ మిషన్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. అంతకుముందు గుండ్రంపల్లి గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అనంతరం మాట్లాడుతూ రైతు పండించిన పంట ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని దళారు చేతిలోకి వెళ్లకుండా డైరెక్ట్ ఐకెపి కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని అమ్మకాన్ని చేయాలని అన్నారు. జిల్లా సహకార అధికారి పత్యానాయక్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి,వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,తహసిల్దార్ జి కృష్ణ నాయక్,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,సిఐ నాగరాజు ఎస్సై ధర్మ,మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, మాజీ ఎం సి చైర్మన్ కాటం వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,పిశాటి బిష్మారెడ్డి,అంతటి పారిజాత నరసింహ,దేశబోయిన మల్లమ్మ,రామచంద్రం,నాగరాజు, కోనేటి యాదగిరి,బడుగు లింగస్వామి,గోలి గణేష్, గోలి అరవింద్,కాటం సత్తయ్య,యాకారి లింగస్వామి,ఏఈఓ కృష్ణకుమారి స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## మండే వేసవి ఎండలకు ప్రజల దాహార్తిని తీర్చే చల్లని నీరు

**దేవేంద్ర ఫౌండేషన్ అధ్వర్యంలో చలివేద్రం ఎర్పాటు**

**చలివేంద్రంను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్**



మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): రాబోయే వేసవి కాలంలో ఎండలకు ప్రజల దాహార్తిని తీర్చడానికి తుక్కుగూడలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాబోయే వేసవి కాలంలో మరింత ఎండలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్న చలివేద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, మున్సిపాలిటీ అధ్యక్షులు బరిగెల హేమలత రాజు గౌడ్,మాజీ కౌన్సిలర్ జపాల సుధాకర్,బాకీ వికాస్,శ్రీ కె రఘుపతి,కాటం భాస్కర్ గౌడ్,రాజు ముదిరాజ్,శ్రీ కృష్ణ,దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం,కందుకూరు మండలాల్లో జైబాపు జైభీమ్ జైసంవిధాన్

**మన చరిత్ర, రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బీజేపీ౹ కాంగ్రెస్ నేతల ఆరోపణ**

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): భారత అత్యున్నత రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ( %ఖూ=%) ఆదేశాల మేరకు కందుకూరు మండలం కొత్తగూడ, జైతారం, పులిమామిడి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చ్కెర్మన్ కృష్ణానాయక్, బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, వెంకటేష్ గౌడ్, రాణాప్రతాప్ రెడ్డి, డైరెక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రశాంత్, సురేందర్, సులేమాన్ పాల్గొన్నారు.మహేశ్వరం మండలం చిన్నతూర్పు, పెద్దమ్మతండా, నల్లచెరువుతండా, మాణిక్యమ్మగూడ గ్రామాల్లో జరిగిన జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమాల్లో జిల్లా మాజీ ఛైర్మన్ తీగల అనితారెడ్డి, మార్కెట్ కమిటీ వైఎస్ చాకలి యాదయ్య, డైరెక్టర్లు అల్లె భిక్షపతి, ఆలయ చైర్మన్ అల్లె కుమార్, ఆవుల యాదయ్య, నందిగామ నరసింహ, విఠల్ నాయక్, పొలెపల్లి శ్రీనివాస్, మంత్రి అంజయ్య పాల్గొన్నారు.




## ఏఐసీసీ కీలక సమావేశాల్లో పాల్గొన్న : పామేన భీమ్ భరత్

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):గుజరాత్ లోని అహ్మదాభాద్ వేదికగా జరిగిన ఏఐసీసీ ప్లినరి ముఖ్య సమావేశంలో మంత్రులతో పాటుగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ పాల్గొన్నారు.దాదాపు 64ఏళ్ల తర్వాత గుజరాత్ లోని అహ్మదాభాద్ లో జరిగిన ఏఐసీసీ కీలక సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నుంచి మొత్తం 44మంది నేతల ఆహ్వానంలో భీమ్ భరత్ కూడా ఆహ్వానం అందుకున్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..బ్రిటిష్ వాళ్ల కంటే బీజేపీ వాళ్లే ప్రమాదకరమని,వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అందరూ కలిసి కట్టుగా శ్రీకారం చుట్టాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపిన విషయాలను యాది చేశారు.అందరం హస్తం గెలుపుకు పాటుపడాలని పామేన భీమ్ భరత్ తెలిపారు.

## కొబ్బరి రైతులకు ప్రభుత్వం శుభవార్త

**1330 రైతులకు 2.3 కోట్ల రూపాయలు జమ**

అమరావతి,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొబ్బరి రైతులకు శుభవార్త చెప్పింది. వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేసినట్లు తెలిపింది. కొబ్బరి రైతుల కోసం ఏర్పాటు చేసిన పథకం కింద వారికి సాయం అందించింది. ప్రస్తుతం ఏపీలోని కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటల పునరుద్ధరణ పథకం అమలులో ఉంది. ఈ పథకం కేవలం కొబ్బరి రైతుల కోసం మాత్రమే ఏర్పాటు చేయబడింది. నష్టపోయిన కొబ్బరి రైతులకు ప్రభుత్వం ఈ పథకం కింద సాయం అందిస్తుంది. చనిపోయిన కొబ్బరి రేట్లు-, కాయలు కాయని చెట్లకు ప్రభుత్వం డబ్బుల ఇస్తుంది. గతేడాది మే, జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన, కాయలు కాయని చెట్లను ఉద్యానవన శాఖ గుర్తించింది. రైతుల పేర్లు నమోదు చేసుకుంది. నష్టపోయిన ఆ రైతులకు ఆర్థిక సాయం కింద కొంత డబ్బు వారి అకౌంట్లలో పడింది. ప్రభుత్వం ఒక్కో చెట్టుకు 1000 రూపాయలు సాయం చేసింది. కోనసీమలో 850 హెక్టార్లలో 23 వేలకు పైగా కొబ్బరి చెట్లకు ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. 1330 రైతులకు ఏకంగా 2.3 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ అయ్యాయి. కోనసీమ రైతులు తప్పని సరిగా కొబ్బరి చెట్ల పునరుద్ధరణ స్కీమును వినియోగించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. హెక్టారుకు 32 చెట్లకు పరిహారం అందిస్తామని అన్నారు. ఇక, ఈ పథకం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మాత్రమే అమలు చేస్తారు. ఒకసారి ఈ పథకం కింద లబ్ధి పొందితే.. తర్వాత సంవత్సరం ఈ పథకం వారికి వర్తించదు. సాధారణంగా కొబ్బరి చెట్లు ప్రదేశం అనుకూలతను బట్టి 60 నుంచి 100 సంవత్సరాల వరకు బతుకుతాయి.

## గర్భిణీలు పోషక పదార్థాలను తీసుకోవాలి

**ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ పాఠశాల హెచ్ఎం ఖండ్యానాయక్**

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: గర్భిణీలు పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మ, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ ఖండ్యానాయక్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామంలో అంగన్వాడి పాఠశాలలో బుధవారం పోషక పక్షం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గర్భిణీలు ఆకుకూరలు కూరగాయలు చిరుధాన్యాలు రోజు తినే ఆహారంలో చేర్చుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా బలంగా ఉంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అమృతమ్మ లక్ష్మీదేవి ఇంద్రావతి కే కవిత మార్తమ్మ పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## విద్యాను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

**రజక సంఘం జిల్లా కార్యదర్శి మోత్కూరు వెంకటేష్**



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: విద్య విషయంలో ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కేంద్రంలోని కరణం వెంకట్రావు మెమోరియల్ హైస్కూల్లో వెంకటేష్ కూతురు సహస్ర పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పెన్సు చాక్లెట్లు స్వీట్స్ పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తన కూతురు సహస్రతో చదువుకుంటున్న తోటి విద్యార్థులతో పుట్టినరోజు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది అని హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో విద్యా విషయంలో ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని, భగవంతుడే ఒక మనిషిని మేలుకొలిపి మానవ రూపంలో వచ్చి సేవ చేయడమే నిజమైన ప్రతిరూపం మనలో మనం ప్రతి ఒక్కరము తోటి వారికి సహాయం పడడంలో సంతోషంగా ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో కె వి ఎం పాఠశాల ఇన్చార్జ్ అశోక్ ఉపాధ్యాయులు భవాని మాధవి, జ్యోతి స్కూల్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## 108 లో జ్వరమే కాదు... జన్మకూడా!

**అత్యవసర సమయంలో 108 సిబ్బంది అపూర్వ సేవా దృక్పథం**





**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :** "జీవితమే ప్రథమం" అనే సిద్ధాంతాన్ని మరోసారి ప్రదర్శించింది 108 అత్యవసర వైద్య సేవ. నల్గొండ జిల్లా త్రిపురారం మండలానికి చెందిన 108 అంబులెన్స్ సిబ్బంది మానవత్వాన్ని చాటే విధంగా అత్యవసర సమయంలో ఓ మహిళకు అంబులెన్స్‌లోనే ప్రసవం నిర్వహించారు.మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంకు చెందిన అలివేలు అనే గర్భిణీ బుధవారం ఉదయం 5:30 గంటల ప్రాంతంలో పురిటి నొప్పులతో బాధపడుతుండగా, కుటుంబసభ్యులు 108 సేవలకు సమాచారం అందించారు. స్పందనలో నిమిషాల వ్యవధిలో అక్కడికి చేరుకున్న ఈఎంటి బ్రహ్మ, డ్రైవర్ అజర్, సహాయకుడు కుమార్ సమన్వయంతో, అలివేలుకు అంబులెన్స్‌లోనే విజయవంతంగా ప్రసవం చేయించారు.అలివేలు మగబిడ్డకు జన్మనివ్వగా, తల్లి-శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని సిబ్బంది తెలిపారు. అనంతరం వారిని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు వారి ఆరోగ్యం నిలకడగా ఉందని ధృవీకరించారు.ఈ సందర్భంగా ప్రజలకు సందేశమిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఈఎంటి బ్రహ్మ సూచించారు. అంబులెన్స్ సిబ్బంది చూపిన ధైర్యం, సేవాభావం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.